రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి : చంద్రశేఖర్

తిరుమలగిరి(సాగర్), మే 23 : రైతులు పంట పొలాల్లో యూరియా వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌యాదవ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని నెల్లికల్ గ్రామంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం, రసాయన మందుల పిచికారీ, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను భద్రపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ అధికారి రాంబాబు, ఎఫ్‌పీఓ చైర్మన్ బాలకృష్ణ, ఏఈఓ అధికారి రామాంజనేయులు, అభ్యుదయ రైతులు శ్రీనివాస్, అనంతరెడ్డి పాల్గొన్నారు.

చిట్యాలలో భవిత సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

భవిత సెంటర్ పరిశీలించిన డీఈఓ

చిట్యాల, మే 23 : మిషన్ భవిత కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌ను డీఈఓ బొల్లారం భిక్షపతి శుక్రవారం సందర్శించారు. ఏఈ, ఎంఈఓలు స్థానిక కాంట్రాక్టర్ల ద్వారా పనులు పూర్తి చేయించాలని సూచించారు. అదే విధంగా యాక్టివిటీ రూమ్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడానికి తగిన గది ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆయన వెంట ఎంఈఓ, ఐఈఆర్పీ గీత ఉన్నారు.

మాట్లాడుతున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల మూసివేత : అశోక్

మిర్యాలగూడ, మే 23 : జిల్లాలో సుమారు 298 ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణమవుతున్న విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులే కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముగాస్తూ విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. జిల్లాలో 298 ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు గురవుతున్నాయంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచించి ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్ది పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చండూరు ఇన్‌చార్జి ఆర్డీఓగా రమణారెడ్డి

చండూరు, మే 23 : మండల ఇన్‌చార్జి ఆర్డీఓగా రమణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్డీఓ శ్రీదేవి సెలవుపై వెళ్లారు. రమణారెడ్డి ప్రస్తుతం దేవరకొండ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్నారు.

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

వాటర్ ప్లాంట్ శంకుస్థాపన పనులు ప్రారంభిస్తున్న గ్రామస్తులు

శాలిగౌరారం, మే 23 : మండలంలోని అంభారిపేట గ్రామంలో దాతల సాయంతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన ఎంఈఓ ఎర్ర శంకరయ్య తల్లిదండ్రులు ఎర్ర నర్సయ్య, సాలమ్మ, సీఐ సుంచు సైదులు తల్లి ముత్తమ్మ జ్ఞాపకార్థం గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు.

దేవాదుల ప్రాజెక్టు మ్యాప్ పరిశీలన

తిరుమలగిరి, మే 23 : దేవాదుల ప్రాజెక్టు నుంచి తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం, తొండ గ్రామాలకు వచ్చే 11 ఆర్ కాల్వల మ్యాప్‌ను ఆర్డీఓ వేణుమాధవ్‌రావు. శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట తాసీల్దారు హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100
PLOT FOR SALE
★సాగర్ రోడ్‌లోగల రెయిన్‌బో వెంచర్ ఫేస్-2 నందు 300 చ॥గల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. గజం: 5,500/- రూ.లు. సంప్ర॥ 9885650635, 6281714883.
NT-329532
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు బాగా తెలిసిన సమాచారం కొరకు సంప్రదించండి మరిన్ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మిర్యాలగూడ: 9182777059

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, మే 23 : ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంపై జిల్లా రైతులను ప్రోత్సాహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటల సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా అవగాహన కల్పించాలన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయాధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉంటుందని, పంట విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఉంటాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్లు, ఆదాయం వచ్చే వాణిజ్య పంటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి రెండు మండలాలను కలిపి క్లస్టర్‌గా ఏర్పాటు చేసి మార్కెటింగ్‌కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, కట్టంగూర్ రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకుడు నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్ర ఆలోచనతో ముందుకు వెళ్లాలని సూచించారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మారెడ్డి, ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యుడు అంజిరెడ్డి, రైతు జక్కుల వెంకటేశ్, సెంద్రీయ వ్యవసాయ రైతు నవీన్ రెడ్డి, కోట్టం సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రావు, మందడి గోపాల్‌రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బోడ్డు ఈదయ్య, పెద్దపూర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడుల గురించి వివరించారు. అనంతరం కూరగాయలు, పామాయిల్ పెంపకంపై రాష్ట్ర ప్రభుత్వం రుపొందించిన కరపత్రం, బుక్‌లెట్‌ను కలెక్టర్ అవిష్కరించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్, ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి ఉన్నారు.

పండ్ల తోటల నిర్వహణ ఖర్చులకు దరఖాస్తులు : ఎంపీడీఓ

మునుగోడు : కొత్తగా పండ్ల తోటలు సాగు చేసే రైతులకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మూడేండ్ల పాటు నిర్వహణ ఖర్చులు ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ విజయ్‌భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరికి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించే దిశగా ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని పోత్సహిస్తోందని చిన్న, సన్నకారు రైతులకు రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు. మొక్కలు నాటిన తర్వాత మూడేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలైన మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, సీతాఫలం, సపోట, మునుగు, డ్రాగన్‌ఫ్రూట్ వంటి పండ్ల తోటలను సాగు చేయాలని సూచించారు. ఉపాధి హామీలో జాబ్‌కార్డు కలిగిన రైతులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే భగత్ అమెరికా ప్రయాణం

హైదరాబాద్ నుంచి అమెరికా పర్యటనకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

హాలియా, మే 23 : నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ శుక్రవారం అమెరికా బయల్దేరారు. ప్రవాస తెలంగాణ వాదుల ఆధ్వర్యంలో జూన్ 1న అమెరికాలోని డల్లాస్‌లో నిర్వహించబోయే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో ఏర్పాట్ల పర్యవేక్షణకు గాను భగత్ అమెరికా వెళ్లారు. కేటీఆర్ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు అక్కడే ఉండనున్నట్లు తెలిసింది.

ఉమెన్స్ ఫర్ ట్రీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడటౌన్, మే 23 : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0లో భాగంగా శుక్రవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు చిన్నచెరువు వద్ద ఏర్పాటు చేసిన ఉమెన్స్ ఫర్ ట్రీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆ వార్డు పరిధిలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, ఎస్ఐ వెంకటరమణ, మెప్మా టీఎంసీ బక్కయ్య, సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

విద్యారంగంలో జిల్లాను రోల్ మోడల్‌గా నిలుపాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

దేవరకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మిర్యాలగూడ: మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

నల్లగొండ : అర్థశాస్త్రంపై అవగాహన కల్పిస్తున్న అక్కెనపల్లి మీనయ్య

చందంపేట(దేవరకొండ) : విద్యారంగంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను రోల్‌మోడల్‌గా నిలుపాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఐదు రోజుల ఉపాధ్యాయుల ఐక్య వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరకొండతో పాటు నియోజకవర్గంలోని చందంపేట, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము మండలాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు సంస్థల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులకు అక్షర జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, మే 23 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరూ వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిలో బోధనా సామర్థ్యాలు పెంపొందేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సహాయ, సహకరాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధునిక బోధనా పద్ధతులకు శిక్షణ దోహదం : డీఈఓ భిక్షపతి

మిర్యాలగూడ : మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతుల అమలు కోసం ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని డీఈఓ భిక్షపతి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం దామరచర్ల, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలని సూచించారు. శిక్షణ అంశాలను ఉపాధ్యాయుల నుంచి అడిగి తెలుసుకున్నారు. శిక్షణ ప్రదేశాల్లో వసతి, భోజన సౌకర్యం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపర్చి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు తెలుగులో ధారాళంగా చదువడం, రాయడం వంటి నైపుణ్యాన్ని మెరుగు పర్చాలన్నారు. జూన్ 6 నుంచి ఉపాధ్యాయులందరూ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి పిల్లల పేర్లు నమోదు చేయించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓలు లావూరి బాలు, ఎం.బాలాజీనాయక్, ఆర్.వరలక్ష్మి పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : రాధారెడ్డి

చిట్యాల : ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, ఇక్కడ నేర్చుకున్న విషయాలను పాఠశాలల్లో అమలు చేయాలని ఎస్ఎస్ఏ ఎస్పీడీ రాధారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు నాలుగో రోజు శుక్రవారం రాధారెడ్డి, డీఈఓ భిక్షపతి వేర్వేరుగా సందర్శించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్, రిసోర్స్ పర్సన్స్ కరుణాకర్, అశోక్ రెడ్డి, అంజయ్య, రెహనా కౌసర్, విజయ్, కృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : ఎంఈఓ

పెద్దవూర, మే 23 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ తరి రాములు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. అనంతరం సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ రవిని సన్మానించారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ దైదా రవి, డీఆర్పీ ఇరుమాది పాపిరెడ్డి, మండల నోడల్ అధికారి శేషు, ఎంఆర్పీ దేవేందర్, దుర్గాప్రసాద్, నరేందర్, జాహెదా బేగం, నర్సింహాకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్థశాస్త్రంపై పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి : మీనయ్య

రామగిరి, మే 23 : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అర్థశాస్త్రం అంశాలను పరిపూర్ణంగా వివరించి దానిపై పట్టు సాధించేలా చేయాలని ప్రముఖ విశ్రాంత అర్థశాస్త్ర అధ్యాపకుడు, నల్లగొండ ఎకానామిక్స్ ఫోరం వ్యవస్థాపకుడు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య అన్నారు. నల్లగొండలోని సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణకు ఆయన హాజరై అర్థశాస్త్రంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య, టీచర్స్ పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితులకు జరిమానా

నిడమనూరు, మే 23 : ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపర్చిన కేసులో నిందితులకు జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి టి.స్వప్న శుక్రవారం తీర్పు చెప్పారు. కోర్టు లైజన్ అధికారి షేక్ అలీ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మాపురం గ్రామానికి చెందిన బందారపు గిరి 2017 సంవత్సరం సెప్టెంబర్ 17న ఉదయం తన వ్యవసాయ భూమిని దున్నుతుండగా కాడి గెట్టు పక్కన పొలం గల బందారపు దశరథ, మల్లికంటి లక్ష్మమ్మ, బందారపు తిరుమలయ్య అక్రమంగా వ్యవసాయ భూమిలోకి ప్రవేశించి దున్నారు. గమనించిన గిరి తన వ్యవసాయ భూమిని ఎందుకు దున్నుతున్నారని ప్రశ్నించాడు. దీంతో మూకుమ్మడిగా కర్రతో దాడి చేయగా గిరి గాయాలపాలయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ, బి.యాదయ్య కేసు నమోదు చేసి నిందితులపై కోర్టుకు చార్జిషీట్‌ను సమర్పించారు. కేసు విచారణలో భాగంగా సాక్షులను విచారించిన జడ్జి నేరం రుజువు కావడంతో నిందితులు దశరథ, లక్ష్మమ్మ, తిరుమలయ్య కు రూ.500 చొప్పున జరిమానా ఖరారు చేశారు. జరిమానా చెల్లించని పక్షంలో నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.సాధన వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ నవీన్ ప్రాసిక్యూషన్‌కు సహకరించారు.

మిర్యాలగూడలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మే 23 : పట్టణంలోని రామచంద్రగూడెం సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ రామచంద్రగూడెం ఫీడర్, 11కేవీ బైపాస్ ఫీడర్, 11కేవీ యాద్గార్‌పల్లి అగ్రికల్చర్ ఫీడర్, 11కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్లకు మరమ్మతులు చేయనున్నారు. ఈ మేరకు పట్టణంలోని రామచంద్రగూడెం, భాగ్యనగర్‌కాలనీ, శ్రీనగర్‌కాలనీ, చైతన్యనగర్, తాళ్లగడ్డ, రాంనగర్, చౌదరీకాలనీ, ఏడుకోట్లతండా పరిసర ప్రాంతాల్లో నేడు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మిర్యాలగూడ టౌన్ 1 విద్యుత్ ఏఈ పి.మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఫత్తేపురం వాసికి దళితరత్న అవార్డు

అవార్డు అందుకున్న ఆరె సైదులు

నేరేడుచర్ల, మే 23 : నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఆరె చిన్న సైదులు దళిత రత్న అవార్డు పొందారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటక రాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి సిద్ధం


పొనుగోడులో నిర్మాణం పూర్తయిన కమ్యూనిటీ హాల్

గరిడేపల్లి, మే 23 : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.10లక్షల నిధులతో ఈ భవనం నిర్మించారు. మాజీ సర్పంచ్ జోగు సరోజినీపిచ్చిరెడ్డి సమక్షంలో హాల్ నిర్మాణం పూర్తయింది. ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడనుంది. త్వరలో అధికారికంగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ జోగు సరోజినీపిచ్చిరెడ్డి తెలిపారు.

నేత్రదానంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన : ప్రసాద్

నల్లగొండ రూరల్, మే 23 : నేత్రదానంపై ప్రజల్లో ఆవగాహన పెరుగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, అడ్వకేట్ ప్రసాద్, డాక్టర్ హరినాథ్ అన్నారు. మండలంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన ఎర్రబోతు శాంతమ్మ (83) శుక్రవారం అకాల మరణం చెందగా కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలు సేకరించి మాట్లాడారు. మరణానంతరం మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచడం వల్ల 15 గంటల వరకు నేత్రదానం చేయొచ్చని, సేకరించిన కార్నియా అనే కంటి పొరను ఇద్దరి నుంచి నలుగురికి అమర్చి కంటి చూపును ప్రసాదించవచ్చని చెప్పారు. ఇప్పటి వరకు 122 నేత్రాలు, 244 కార్నియ పొరలు సేకరించినట్లు తెలిపారు. నేత్రదానానికి అంగీకరించిన శాంతమ్మ కుమారుడు, కోడలు రవీందర్‌రెడ్డి, పద్మ, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం చేయడానికి 99481 43299 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పుల్లారావు, ప్రసూశ్, నితీశ్, శైలజ, యాదయ్య, విజయ్ కుమార్, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి శాంతమ్మకు నివాళులర్పించారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), మే 23 : సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 271 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేసి మాట్లాడారు.

ఆర్థిక సాయం

మునుగోడు,మే 23 : మండల కేంద్రానికి చెందిన పందుల నరసింహ గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందించగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మందుల సత్యం స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఆ నగదును నరసింహ కుటుంబ సభ్యులకు ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈద శరత్‌బాబు, యడవల్లి సురేశ్, అయితగోని విజయ్‌కుమార్, గజ్జల బాలరాజు, పందుల సురేశ్, మందుల లక్ష్మయ్య, జనగాం నరసింహ, గుర్రాల సురేశ్, సునీల్ గవాస్కర్, దుబ్బరాజు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని అంభారిపేట గ్రామానికి చెందిన యాకూబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ శుక్రవారం యాకూబ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయంఅందించారు. చెలకాని మల్లయ్య, మాగి రవి, శేఖర్ ఉన్నారు.

25న కవిరాజ్ సంస్మరణ సభ

సూర్యాపేట టౌన్, మే 23 : మనం వికాస్ వేదిక ఆధ్వర్య